# జ్యోతిష
# బ్రహ్మ రహస్యాలు



మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# జ్యోతిష బ్రహ్మ రహస్యములు

గ్రంథకర్తలు :
జ్యోతిష పండిట్ కీ॥శే॥ **P. K. సుదర్శన్** కేరళ
వీరి శిష్యులు :

వాస్తుసామ్రాట్, దైవజ్ఞరత్న, వాస్తుసింహ,
వాస్తుకళావిశారద, మహామహోపాధ్యాయ, జ్యోతిషపండిట్

**అలుగులశెట్టి ఉమామహేశ్వరరావు,** B.Sc.,
**5సి ది ఎంబసి అపార్ట్‌మెంట్ అశోక్‌నగర్,**
**3వలైను,గుంటూరు - 2**
**ఫోన్స్ : 2234544, 98480 88555, 94406 44222**

**మా ఇతర గ్రంథములు:**

**వరాహమిహిర జాతకపద్ధతి**
**శ్రీమానసాగరీ జాతకపద్ధతి**
**కేరళ జ్యోతిష రహస్యములు**
**వాస్తుశాస్త్రరహస్యములు**
**వాస్తుశాస్త్రరహస్యసూక్తులు**
**ప్రశ్నఅనుష్ఠాన పద్ధతి (ముద్రణ)**
**మనుష్యాలయ వాస్తు (ముద్రణ)**

మొదటి ముద్రణ : **1997**
మలి ముద్రణ : **2005**

© సర్వహక్కులు ప్రకాశకులవి :

ప్రకాశకులు :
**మోహన్ పబ్లికేషన్స్**
కోటగుమ్మం, రాజమహేంద్రవరం - **533 101.**

**Like us on follow Face book / Mohan publications**
**google play android app / Mohan publications**
**www.granthanidhi.com / *www.mohanpublications.com***
***e-books at :- www.kinige.com***

ఈ పుస్తకమునకు సర్వహక్కులు నందిని పబ్లిషర్స్, గుంటూరు వారి నుండి మేము పొందియున్నాము ఇందులోని విషయములు ఇతరులు ప్రచురించుట, అనువదించుట చేసిన యెడల వారు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు.
–మోహన్ పబ్లికేషన్స్

# విషయసూచిక

## నక్షత్ర విశేష ఫలములు


అశ్వనీ నక్షత్రములు 9
భరణీ నక్షత్రములు 15
కృత్తికా నక్షత్రములు 20
రోహిణీ నక్షత్రములు 25
మృగశీర్ష నక్షత్రములు 28
ఆరుద్ర నక్షత్రములు 31
పునర్వసు నక్షత్రములు 35
పుష్యమి నక్షత్రములు 38
ఆశ్లేష నక్షత్రములు 41
మఖ నక్షత్రములు 45
పుబ్బ నక్షత్రములు 49
ఉత్తర నక్షత్రములు 52
హస్త నక్షత్రములు 56
చిత్త నక్షత్రములు 60
స్వాతి నక్షత్రములు 63
విశాఖ నక్షత్రములు 66
అనూరాధ నక్షత్రములు 69
జ్యేష్ఠ నక్షత్రములు 72
మూల నక్షత్రములు 76
పూర్వాషాఢా నక్షత్రములు 80
ఉత్తరాషాఢా నక్షత్రములు 84
శ్రవణ నక్షత్రములు 88
ధనిష్ఠా నక్షత్రములు 92
శతభిష నక్షత్రములు 95
పూర్వాభాద్ర నక్షత్రములు 99
ఉత్తరాభాద్ర నక్షత్రములు 103
రేవతి నక్షత్రములు 106


## మంచి ముహూర్తం పెట్టడం ఎలా!


నిత్య దోషములు 110
గ్రహస్థితి 111
సంధ్య 111
మృత్యు దగ్ధ యోగములు 112
గండాంతము 112
విష్టి 112
అహి శిరస్సు 113
గుళికుడు 113
ఉష్ణ శిఖ 113
వర్జ్యము 114
ప్రాయశ్చిత్తములు 114
స్థిరకరణము 114
ముహూర్త ప్రాయశ్చిత్తములు 115
ముహూర్త విశేషములు 115
పగలుయందున్న విశేషములు 116
పితృకర్మము 117
షడ్ దోషములు 117
కర్తృ దోషములు 118
ముహూర్త విషయములు 121
బార్హస్పత్య వర్షం 121
సావనం 121
చాంద్రమాసం 121
నక్షత్ర మాసం 122
అయనం 122
చాంద్రమాసముల నిర్ణయం 122
చైత్రాది మాసముల ఋతు నిర్ణయం 123
అధిక మాసం 123
షడ్ దోషములు 123
5 గురు, శుక్రుల మౌఢ్యం 123
నవదోషములు 124

గుళిక ఘడియలు 124
విష్టి 124
గండాంతం 124
ఏకార్గళం 125
అహిమస్తకు 125
దక్షిణాయనమందు వర్జింప వలసినవి 125
మల మాస వర్జములు 125
రాత్రి వర్జం 125
రాత్రి మొదటి రెండు భాగము లందు వర్జింపవలసినది 125
గ్రహణ వర్జములు 126
ప్రభాత వర్జములు 126
ప్రదోషవర్జం 126
మధ్యాహ్న వర్జం 126
అభిజిత్ ముహుర్తం 127
ప్రాహ్నాదులు 127
శుభ పుష్కరం 127
నింద్య పుష్కరం 127
పుష్కర నవాంశములు 128
శుభోదయము, శుభపుష్కరము 128
ముహుర్తమునకు వర్జింప వలసిన గ్రహస్థితి 128
ఆదిత్యోదయ వర్జములు 129
చంద్రోదయ వర్జములు 129
శుక్ర దృష్టి 129
షష్ఠి, అంద్య చంద్రుడు 129
పాపదృష్టి 129
అపరపక్ష వర్జములు 129
సకల శుభకర్మలకు వర్జములు 130
మృత్యుయోగం 130
దగ్ధయోగం 130
సంక్రాంతి వర్జం 130
సంక్రాంతి సమయమందు చేయవలసిన కర్మములు 131
సంక్రమణ పుణ్యకాలం 131
స్థిరకరణములు 131
దోషగణన 131
సర్వత్రా నింద్య సమయము 131
మంచి గ్రహస్థితులు 132
దోషన్యూనత 132
జన్మాది నక్షత్రములు 132
జన్మాను జన్మనక్షత్రము లందు వర్జములు 132
3, 5, 7 నక్షత్రములు 133
జన్మ నక్షత్రమునుంచి 10వ నక్షత్రం 133
జన్మాష్టమం 133
కాల గణన 133
సంగ్రహార్షమ్ 134
శలాక వేదం 134
గురు శుక్రుల బాల్య వార్థక్యములు 134
హరివాసరం 134
అష్టక దివసం 134
అన్నప్రాశన నక్షత్రములు 135
విషద్రేక్కాణములు 135
సముద్ర నీరు ఎక్కుట, దిగుట 135
శూలం 135
ఊర్ధ్వ ముఖాది రాశులు 135
ముహుర్త శుభా-శుభములు 136
స్త్రీ నక్షత్రం ప్రధానముగా చేయు పనులు 136
జన్మరాశి దోష అభావము 136
అభిజిత్ మహిమ 136
గోధూళి లగ్నం 137
శుద్ధి స్థానములు 137
లగ్నదోషం 137
వివాహ చక్రం 138

శుద్ధిస్థాన అపవాదం 138
జన్మాష్టమ రాశియందు
చేయతగినవి 139
ఏక నక్షత్ర విషయం 139
ఊర్ధ్వ ముఖాది లక్షణములు 139
అధోముఖాధి నక్షత్రము
లందు చేయతగినవి 139
గుళిక కాలములో
చెయ్యతగినవి 140
మూర్థో (శీర్షో)దయ
పృష్టోదయ రాసులు 140
యాత్రా శూలం 141
యాత్రా పంచకము 141
రోగము ప్రారంభమైన
నయముకాని నక్షత్రములు 141
పుంసవనమునకు 142
సీమంతమునకు 142
విష్ణుబలి 142
జాత కర్మమునకు 142
నామకరణమునకు 143
చౌళము 143
విద్యారంభం 144
కర్ణవేదములు 144
ఉపసయనమునకు 144
ఉపకర్మములు 144
వేదారంభమునకు 145
వస్త్రాదులు 145
ప్రతిష్ఠాదులు 145
గృహారంభమునకు 146
గృహప్రవేశము 146
కూపఖననము (బావి) 146
శస్త్రబంధనమునకు
(ఆయుధాలు ధరించుటకు) 147
నూతన వస్త్రధారణము 148
యాత్ర 148
ఔషధ సేవకు 149
కంటి చికిత్సకు 149
ఎద్దులకు కాడి కట్టుటకు 149
క్రొత్తగా పొలం దున్నుటకు 150
విత్తనములు జల్లుటకు 150
దుంపలకు కణుపు నాటుటకు 150
క్రొత్త పంటలు ఇంటికి తెచ్చుటకు 151
గణితారంభము 151
వ్యాకరణ ఆరంభమునకు 151
ధర్మశాస్త్ర, పురాణ ఆరంభమునకు 151
వైద్య శాస్త్ర ఆరంభమునకు 151
రాజ దర్శనమునకు 151
రాజ సేవకు 152
గుఱ్ఱములు, ఏనుగు
ఎక్కుటకు మంచి రోజు 152
దాస దాసీలను పంపుటకు 152
ఆట, పాటలు నేర్చుకొనుటకు 152
మృదంగాది వాయిద్యములు
నేర్చుకొనుటకు 152
గర్భ ఔషధమునకు మంచి రోజులు 152
సూతికాలయ ప్రవేశమునకు 153
పిల్లలను ఊయలలో వేయుటకు 153
నూతన వాహన ఆరోహణమునకు 153
పంటకోత కోయుటకు 153
ధాన్యము కూడ బెట్టుటకు 154
ద్రవ్యము ఇచ్చి పుచ్చు
కొనుటకు అశుభకాలము 154
పళ్ళు తోముటకు పనికి
రాని రోజులు 154
ఒక్కొక్క వారమునందు
స్నానానికి ముందు తలకు
నూనె రుద్దిన ఫలములు 154
ఒక్కొక్క తిధులందు చెయ్య తగిన పనులు 154

ఉత్తమ, మధ్యమ, అధమ నక్షత్రములు 156
ఒక్కొక్క నక్షత్రమునందు చెయ్య తగిన పనులు 156
వాస్తు పురుష లక్షణము 159
వాస్తు పురుషుడు నిద్ర లేచు సమయము 159
ఋతు ఫలితములు 160
నక్షత్ర ఫలము 161
రథ ఫలము 161
లగ్నఫలం 161
శంఖుస్థాపన - గృహారంభ ముహూర్తము 162
ముహూర్తము, వేదాంగములు ఆరు 165
జ్యోతిష శాస్త్ర అంగములు - 6 165
గండకాలము 166
ఉష్ణ కాలము 166
విష కాలం 167
సంధి కాలము 167
ఏకార్గళము 168
నక్షత్ర వేధము 170
కాల నిర్ణయము 170
సిద్ధ యెగము 171
అమృతయోగం 171
జల విషయములు 173
సాధారణ విషయములు 175
రాశులు - 12 176
గ్రహములు 176
రాశి - అధిపతులు 176
పాపగ్రహములు 177
శుభ గ్రహములు 177
గ్రహ దృష్టులు 177
ముహూర్త ఫలితములు 179

## స్త్రీ జాతకము

త్రింశాంశ ఫలములు 186
వివాహ లగ్నమునసరించి ఫలితములు 193
'విష కన్య' లక్షణములు 198
మరికొన్ని విష యోగములు 199
స్త్రీ జాతక నక్షత్ర ఫలితములు 200
లగ్న ఫలములు 204
రవి లగ్నాధి భావములందున్న ఫలితములు 206
చంద్ర భావ ఫలితములు 208
కుజ ద్వాదశ భావ ఫలితములు 209
బుధుని ద్వాదశ భావ ఫలితములు 211
గురు ద్వాదశ భావ ఫలితములు 212
శుక్ర ద్వాదశ భావ ఫలితములు 214
శని 12 భావములందున్న ఫలితములు 216
రాజయోగములు 218
ప్రథమ రజస్వల కాల ఫలములు 225
మాస ఫలము 225
వార ఫలము 225
తిథి ఫలము 225
నక్షత్ర ఫలము 226
స్త్రీ - జాతకము, వైధవ్య యోగము 227
వివాహ కలయిక 231
అగూఢమను పొంతనములు 233
వేద దోషము 254

# ముందు మాట

సమస్త జీవ జాలముల మనుగడ నవగ్రహముల, ద్వాదశ రాశుల అనంత నిర్విరామ కదలికపై ఆధారపడి యున్నది. ఈ రహస్యములను మనకు తెలియ చేయునది జ్యోతిష శాస్త్రము. సర్వ శాస్త్రముల కన్న జ్యోతిషశాస్త్రమునకు అధిక ప్రాధాన్యత కల్పించబడినది. కారణము వేదాంగములయిన జ్యోతిషం, కల్పం, నిరుక్తం, శిక్ష, వ్యాకరణం, చందస్సు, ఈ షడాంగములలో జ్యోతిషం ప్రథమాంగము. వేదపురుషుని అవయములందు కళ్ళుతో పోల్చినారు. "సర్వేంద్రియాణాం నయనం ప్రధానము" కన్నులు లేని మానవుని మనము యదార్ధ పురుషునిగా స్వీకరించము. జ్యోతిషశాస్త్రము తెలుసుకోకుండా వేదములు నేర్చుకున్నను పరిపూర్ణత లేదు. కాల స్వరూపము, సృష్ట్యాది రహస్యములు, భూతభవిష్యత్ వర్తమానములు తెలియ చేయు శాస్త్రము కావున అన్ని శాస్త్రముల కన్న ఈ జ్యోతిష శాస్త్రమునకు అధిక ప్రాధాన్యత కల్పించబడినది.

పరాశరాది 18 మంది మహర్షులు ఈ జ్యోతిష శాస్త్రమును సంస్కృత భాషలో మనకందించినారు. ప్రస్తుత కాలమందు సంస్కృత భాష వాడుకలో లేదు. అందువలన ఆసంస్కృత గ్రంధములను ఇతర భాషలలోనికి అనువదించవలసిన అవసరమేర్పడినది. ఆంధ్ర దేశమందు ఇంతవరకు తెలుగులోలేని ప్రశ్నమార్గము, వరాహమిహిర జాతకపద్ధతి, శ్రీమానసాగరి జాతక పద్ధతిని నేను అనువాదము చేసి ఉన్నాను. ఈ మూడు గ్రంధముల ఫల విభాగమునకు సంబంధించినవి.

ప్రస్తుతము మీముందుంచుచున్న జ్యోతిష బ్రహ్మ రహస్యములను గ్రంధము నక్షత్ర విశేష ఫలములు, ముహూర్తదీపిక మరియు స్త్రీ జాతకము అను మూడు విభాగములతో కూడి ఉన్నది.

లగ్న పలములు, రాశి ఫలములు వలె కాక ఈ నక్షత్ర విశేష ఫలితములకు ప్రత్యేకత ఉన్నది. ఆకాశమునందు అనంత కోటి నక్షత్రములున్నను అందు 27 నక్షత్ర సమూహములకు ప్రామాణికము కల్పించబడినది. ఈ 27 నక్షత్రములందు జన్మించిన వారి యొక్క తత్వము, ప్రకృతి, ఆకృతి తెలుపబడినది. స్వభావ విశేషములతో పాటు జీవనగమన మందలి ముఖ్య మార్పులు, అభివృద్ధికాలము తెలుపబడినవి. ప్రతి నక్షత్రమందు స్త్రీలకు ప్రత్యేక ఫలితములు చెప్పినారు. సంతాన వివాహ విషయములే కాక ఆనక్షత్ర జాతకులకు జీవితమందు పనికి రాని నక్షత్రములు తెలుపబడినవి.

ముహూర్త దీపిక అను విభాగమునందు ప్రస్తుతము అందుబాటులో ఉన్న తెలుగు (ముహూర్త) గ్రంధములందలి విషయములే కాక ప్రత్యేక రీతిలో చాలా నూతన విషయములు తెలుపబడినవి. ఫలానాముహూర్తము మంచిదా? అందు ఫలితము లేవి అను విషయము తెలిసినాను.

స్త్రీ జాతక విభాగంలో ప్రస్తుత కలియుగ మందు స్త్రీ ప్రాధాన్యత ఉన్నందున స్త్రీ జాతకము పురుషునిపై ఎటుల ప్రభావం చూపునొ, కుటుంబ మందలి వ్యక్తుల జాతకములు కుటుంబ మందలి అందరిపై ఎటుల ప్రభావము చూపునొ తెలియచేసినాను. ఇంకను వివాహ పొంతన ప్రత్యేక తరహాలో చెప్పబడినది.

గతములో నేనువదించిన కేరళ జ్యోతిష రహస్యములు, వరాహమిహిర జాతకపద్ధతి, శ్రీమానసాగరీ జాతక పద్ధతిని మీరు ఆదరించి అభిమానించారు. ప్రస్తుతము జ్యోతిష బ్రహ్మ రహస్యములను ఈ గ్రంధమును కూడా తెలుగు ప్రజలు ఆదరించుతారని తలంపున మంచి శుభముహూర్తమున పెద్దల సమక్షమున విడుదల చేయచున్నాను.

**సర్వేజనా స్సుఖినో భవంతు**

మీ అశీస్సులతో

**సజ్జన విధేయుడు**

**పి. కె. సుదర్శన్**

పంచమాధి పంచమము, నవమాధిపతి నవమంలో ఉండి గురు సబంధమున్న నలుగురు కుమారులు.

పంచమము శుక్రునకు స్వక్షేత్రమైననూ, బలము కలిగిననూ సంతాన బాహుళ్యము, అందు స్త్రీ సంతాన వృద్ధి.

తుల, వృషభములలో ఒకటి పుత్రస్థానమై అందు శుక్రులుండి గురు సంబంధమున్న 10 నుండి కుమారులు.

లగ్న పంచమమున గురుడు, గురునకు పంచమ శని, శనికి పంచమ రాహువున్న ఒక్క కుమారుడు కలుగును.

3వ ఇంట భాగ్యపతి దశయోగముకాదు, గురువు భాగ్యాధిపతి అయి 8వ ఇంట యున్న భాగ్యము (అనుభవ విరుద్దము)

2, 11 అధిపతులు 6, 8, 12 లలో నుండి లాభమున కుజుడు ద్వితీయ రాహువున్న రాజువలన ధనవ్యయం.

10, 11 అధిపతులు కలసిన లాభాదిపతి దశలో రాజయోగము.

3, 9 లందు శని, 3, 8, 9 లందు గురువున్న యోగము.

భాగ్య రాజ్యాధిపతులు కలసి భాగ్య రాజ్యములందున్న, లేక భాగ్యాధిపతి భాగ్యం, రాజ్యాధిపతి రాజ్యములో యున్న కీర్తి, యోగము.

12వ ఇంట శని, రాహువుతో, క్షీణ చంద్రుడు 7వ ఇంట యున్న తండ్రికి 3 సం॥ల వరకు అపాయకాలము.

పాపగ్రహ దశాధిపతితో కలసిన శుభగ్రహ భుక్తి మిశ్రమఫలము, శుభులతో కలసిన శుభగ్రహ భుక్తికొంచెము శుభఫలమిచ్చును.

పంచమాధిపతి బుధుడు, మేష, వృశ్చికములలోగాని, శతృగృహములోగాని యుండివానికి వ్యయమున శనియున్న సంతానము కలుగదు.

ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః
ఓం హరిశ్రీ గణపతయే నమః
శ్రీ గురుభ్యోనమః

# నక్షత్ర విశేష ఫలితములు

అనంతమైన అకాశమండలమునందు కోటానుకోట్ల నక్షత్రము లున్నవి. అందులో 27 నక్షత్రములకు జ్యోతిశ్చక్రమందు ప్రాధాన్యత కల్పించబడినది. ఈ నక్షత్రములందు జన్మించిన మానవుల స్వభావ తత్వములు, అభివృద్ధి ఈ దిగువున తెలుపుచున్నాను. ఈ ఫలితములు లగ్నఫలములు, రాశి ఫలములకన్నా అధిక ప్రాధాన్యత కల్గియున్నవి.

# అశ్వని :

27 నక్షత్రములందు యిది మొదటి నక్షత్రము. అశ్వనీ నక్షత్రము మేషరాశియందు స్థితమై యున్నది. జ్యోతిశ్చక్రము మేషరాశితో అందు అశ్వని నక్షత్రముతో ప్రారంభమగును. ఆకాశమునందు గుఱ్ఱము ముఖము లాగా కనపడు మూడు నక్షత్రములే అశ్వనీ నక్షత్రము. ఈ నక్షత్రము ఆకాశమండలము నందు శిరస్సు పై భాగమునకు వచ్చునప్పుడు కర్కాటక లగ్నమందు 1 1/2 ఘ గతించినట్లు గణిత శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. వింశోత్తరి దశయందు ఈ నక్షత్రమునకు కేశువు అధిపతి అగును. ఈ నక్షత్ర మొదటి పాదమునకు గండాంతర దోషమున్నది.

పంచమ నవమాధిపతులు ద్వితీయమందు కలసిన స్త్రీ సంతానము.

అశ్వనీ నక్షత్రమందు జన్మించిన వారు సౌందర్యము కలవారు. వీరి ఆరోగ్యము సామాన్యముగా ఉండును. సర్వ కార్యములందు సామాన్యము కన్నా అధిక తెలివి, జ్ఞాపకశక్తి సామర్థ్యము వీరిలో కనపడును. చైతన్యవంతమైన విశాలమయిన కళ్ళు, విస్తారమైన లలాటము, లావాటిముక్కు, ప్రశాంతమయిన గంభీరమయిన ముఖభావము ఈ నక్షత్ర జాతకుల ప్రత్యేక లక్షణము. ఏకార్య మయినను జాగుగా ఆలోచించి సావకాశముగా చేయు స్వభావం వీరిలో ఉండును. వెంటనే ఏ విషయమునందును వీరు కలుగు చేసుకొనరు. ఎటువంటి చెడు గుణము లకు అధీనులుకారు. ఆలోచన చేసిగాని లేక ఆలోచన చేయక ఏదైన ఒక పద్ధతి స్వీకరించిన యెడల ఎంత కష్టనష్టములు వచ్చినను అందునుండి వెనుదిరుగు స్వభావం వీరికి ఉండదు.

స్వభావమందు వీరు చాలా శాంతమైనవారుగా కనపడినను ఎవరికి అర్థము కాని సామర్థ్యము, ఎవరి నిర్బంధము, బలప్రయోగమునకు తావు యివ్వని మనః స్థితియ, స్థిరమైన దారుఢ్యము ఈ నక్షత్ర జాతకుల ప్రత్యేకతలు. ఇందు విశేషించి మేష, మిథున, సింహ, తుల, ధనుర్, కుంభ రాశులైన పురుష రాశులందు సూర్యుడుండగా జన్మించినవారికి పై స్వభావములు అగ్రస్థాయిలో ఉండును. ఆశ్రిత జనవాత్సల్యము, తనను నమ్ముకొనినవారిని అపద సమయమందు కాపాడుట వీరి విశిష్ట గుణములు, ప్రాయేణ ఈ నక్షత్ర జాతకులు ప్రసన్న వదనులు. ఎంతటి సంభ్రమ కార్యములు జరిగినను వీరు అతిశయోక్తి గల శాంతత వహించెదరు. మరియు ఇతరులను యుక్తితో శాంతింప చేయుదురు. ఇంకను ఇతతుల అభిప్రాయములను మార్పుటకు కూడా వీరు సమర్థులు. అయినను వీరు జీవన గమనమందు శాంతికి భంగం కలిగిన యెడల వీరిని శాంతింప చేయుట జాలా అసాధ్యము.

అశ్వనీ నక్షత్ర జాతకులలో దృఢమైన ఈశ్వర విశ్వాసం కనపడును. అయినను మతపరమైన దైవికపరమైన అంధ విశ్వాసములకు వీరు దూరంగా ఉందురు. పాత కార్యములకు కొత్త రూపు దిద్దుటలో వీరు సమర్థులు. కుటుంబ కార్యములందు వీరికి మితవాదము ఉండును.

మిత్రజన కార్యములందు అతి వాదముండును. వీరు ఆలోచనశక్తి కలవారు. ఒక్కొక్కప్పుడు యుక్తిగా మాట్లాడుతారు. సంగీత సాహిత్యాది కళలందు వాసన కలవారు. లలిత కళలందు రసికులై ఉండును. స్వతఃహాగా బుద్దీబలము గల వీరు అనవసర కార్యముల గురించి ఆలోచించుటవలన వీరికి మనో సుఖము తగ్గును.

బుద్ధిబలమయిన ప్రవర్తన మూలంగా వీరికి సామర్థ్యము పురోగమనము కలుగును 30 సంవత్సరముల వయస్సు నిండువరకు పలువిధములైన ప్రతి బంధకములతో వీరు కష్టములను అధిగమించవలసి ఉన్నది. 30 సంవత్సరముల తరువాతనే వీరికి స్వతంత్రమయిన అభివృద్ధి కాలం ప్రారంభమగును. ఆ అభివృద్ధి సుమారుగా 50 వయస్సు నుండి 55 వయస్సు వరకు ఉండును. తదుపరి వీరికి చాలావరకు అభివృద్ధి కుంటుపడును. వీరిలో చాలామంది 55 వయస్సు తదుపరి ఉపదేశకులుగాను, సంఘ ప్రవర్తకులుగా గాని, కుటుంబ కార్యములతో గాని జీవించుదురు.

అశ్వనీ నక్షత్ర జాతకులు కుటుంబ జనులతో విరోధమునకు, విద్వేషమునకు గురిఅగుట అనపడి ఒక సాధారణ విషయము. తండ్రినుండి చెప్పుకోదగిన ప్రోత్సాహము, శుభములు ఏమియు లభించవు అటులనే సహోదరుల నుండి కూడా వీరికి అభివృద్ధి ఏమి ఉండదు. స్వతంత్రమయిన ప్రవృత్తియందు మార్గ మందు పరిశ్రమ వలన వీరికి అభివృద్ధి కలుగును. ఇతర జనులనుంచి సహాయము అభివృద్ధి కలుగును.

అశ్వనీ నక్షత్ర జాతకులు మామూలుగా పిశునులు అయినను, అభిమాను లయినందున అభిమానము కొరకు అధికముగా ఖర్చు చేయుదురు. అందువలన సంపదలో ఆదాయము కన్నా వ్యయము ఎక్కువ ఉండును. ఏమైనను స్వేచ్చా మార్గమందు సుఖభోగములను అనుభవించుట వీరి ప్రథమము, ప్రధానమయిన ఉద్దేశ్యమగును. ఇల్లు, ఇంటి పరిసరములు, ఉపయోగించు వస్తువులు పరిశుభ్రముగా ఉంచుటయందు పట్టుదలగా ఉందురు.

రవి ద్వితీయమందున్న జారుడు (శుభగృహ సంబంధము లేక)

 1, 4, 9, 10 అధిపతులు చతుర్థమందున్న గొప్ప ఆసనమందు కూర్చొనును.

అశ్వనీ నక్షత్ర జాతకులు బయటకు మంచి ఆరోగ్యవంతులుగా కనపడినప్పటికి వీరికి పార్శ్వరోగము, వాతరక్తము, మూత్రాశయ రోగములు, హృదయరోగములు మొదలగు రోగముల వలన ఆపదలు కల్గును. అయినను ఆరోగ్యాన్ని గురించి అంతగా పట్టించుకొనరు. ఔషధము కన్నా ఆత్మ స్థయిర్యముతో కూడిన దినచర్యతో రోగశమనము కల్గునని విశ్వసించేవారే ఈ నక్షత్ర జాతకులందు అధికులు.

వీరు అతి కాముకులు, మత్తు పదార్థముల యెడల అభివాంఛ లేక అసక్తి గలవారు. క్రమానికి అతీతముగా ఈ కార్యములందు వీరు నియంత్రణ వదలి జీవించుట వలన జీవితము చెడగొట్టుకొనువారు కూడా కొందరు ఉందురు. నియంత్రణశక్తి వీరి జాతకములో లేనియెడల వీరు చెడుజనులై తీరుదురు. అయినను మనసుకు హత్తుకుపోయే శక్తివంతమైన విషయములు ఏవైనా నమ్మినయెడల ఆ చెడు అలవాట్లు వదిలివేయుదురు.

వీరి దాంపత్య జీవితము ఐశ్వర్యపూర్ణంగా ఉన్ననూ సంతృప్తికరంగా ఉండదు. ఈ నక్షత్రమందు జన్మించనవారి జాతకమందు శుక్రుడు, రాహువు అనిష్ట స్థానమందున్న యెడల భార్యామరణం సంభవించును. అటులనే శుక్రకుజులు అనిష్ట స్థానమునయున్న యెడల భార్య అనారోగ్యముతో జీవించును. అందువలన జీవితము సంతృప్తికరముగా ఉండదు. అటులనే బుధశనులు అనిష్ట భావమందున్న యెడల వివాహమునకు ఆలస్యము కల్గును. అందువలన అక్రమ బంధము కలుగును గురువు అనుకూలంగా ఉన్నయెడల వీరికి సంతాన భాగ్యం కలుగును.

అశ్వనీ నక్షత్ర మొగటి పాదమందు జన్మించినవాడు చాడీలు చెప్పువాడు, ధైర్యం గలవాడు. ఇతనిని ఎవరు యిష్టపడరు. పాపకర్మలు చేయువాడు. ఈశ్వర ధర్మాన్ని ఉపేక్షించువాడు. ఇతరులకు ద్రోహం చేయువాడు అగును.

అశ్వనీ నక్షత్ర 2వ పాదమందు జన్మించినవాడు సామాన్యంగా సర్వవిషయములందు జ్ఞానం కలవాడు. విశేషమయిన శాస్త్ర అర్థములు తెలిసినవాడు. సంగీత కళా విద్యలందు సమర్థుడు. అతిథి సత్కారము

మొదలగు కార్యము అందు అధిక సమర్థుడు. చూచిన వెంటనే అందరినీ సంతోషపెట్టుటకు ప్రయత్నించువాడు. ఇతరుల మంచి చెడులందు మంచిని మాత్రమే విశ్వసించేవాడు అగును.

అశ్వనీ 3వ పాదమందు జన్మించినవారు గణిత విద్యయందు సమర్థులు; కావ్య రచనలో జ్ఞానం కలవాడు. ప్రసన్నులు, ఇతరులకు మంచి చెడుల గురించి బాగా బోధపరచువాడు. అర్మరోగము, మొండి పట్టుదల కలవాడు.

అశ్వనీ 4వ పాదమందు జన్మించువాడు స్త్రీలందు యిష్టము, సౌందర్యము మేధాశక్తి కలవాడు. జ్యోతిష్యుడు వేద జ్యోతిషవిద్య తెలిసినవాడు. సత్యవాది. స్త్రీ జనులకు యిష్టుడు అగును.

అశ్వనీ నక్షత్రమందు జన్మించిన స్త్రీలకు పైన చెప్పిన ఫలములు చాలావరకు సరిపోవును. కొన్ని ప్రత్యేక విషయములు చెప్పుచున్నాను. వీరు అధికమయిన ఈశ్వర విశ్వాసం, మతవిశ్వాసం కలవారే. హృదయము లలిత మయినది. కష్టములను ఓర్చుకొను శక్తి వీరికి ఉండదు. భర్తయెడల నిష్కళంక భక్తి వీరిలో కనపడును. కుటుంబ బాధ్యతయందు, ఉద్యోగ రంగమందు వీరు అసమాన్యముగా శోభించెదరు. స్నేహం, ఔదార్యము, దానము, దండమునకు వీరు లొంగరు. పట్టుదల, వాచాలత, మొండితనము వీరికి ఉండును. అయినను వీరు ఐశ్వర్యవతులు, స్వజన వాత్సల్యము కలిగిఉందురు. ఒక్కొక్కప్పుడు పురరషులకన్నా అధిక బుద్ధిమంతులుగా నటించే స్వభావం వీరికి ఉండును.

అశ్వనీ నక్షత్రమందు మొదటిది (15 ఘడియలు) గండాంతర పాదముగా చెప్పియున్నారు కదా ! అందు 3 3/4 ఘడియలు (1 1/2 గంట) అధిక దోషముండును (1వ పాదంలో 1వ పాదం). ఇందు జన్మించినవారు ఆరోగ్యహీనులు, ప్రథమ కోపం కలవారు. మోసము చేయువారు, అబద్ధములు పల్కువారు, చెడుపనులు చేయుటయందు అగ్రగణ్యులుగా ఉందురు. స్నేహ స్వభావము వీరిలో కొద్దిగ కూడా ఉండదు. వీరి జాతకమందు సౌభాగ్య లక్షణములున్నను వీరు (1వ పాదంలో 1వ

పాదమందు జన్మించినవారు) దానిని అనుభవించలేరు. కుటుంబమునకు, తల్లి దండ్రులకు వీరు కష్టములు కలుగచేయుదురు. గండాంతర దోషమున్నవారు తల్లి తండ్రుల నుండి కుటుంబము నుండి వేరుపడి జీవించుదురు.

అశ్వనీ నక్షత్ర జాతకులకు కృత్తిక, మృగశిర, పునర్వసు, చిత్త, అనూరాధ, జ్యేష్ఠ నక్షత్రములు ఏ కార్యమునకు పనికిరావు. ఈ పై నక్షత్రములలో జన్మించిన వారితో సంబంధములు వీలై నంతవరకు వదిలి వేయవలెను.

ఈ నక్షత్రము విత్తనములు వేయుటకు, అరటిచెట్టు నాటుటకు, దేవపూజ చేయుటకు, విద్యారంభమునకు మంచిది. మొదటి దశానాదుడు కేతువగును. అశ్వని ప్రథమ పాదమున జన్మించిన పితృగండమున్నది. విశేష దోవమగుటచే యధావిధిగా హోమశాంతి నాచరించవలెను.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Jyotisha+BrahmaRahasyamulu](http://kinige.com/book/Jyotisha+BrahmaRahasyamulu)

* * *